క్లుప్తంగా

వైద్య ఖర్చుల కోసం ఆర్థిక సాయం



నగదు అందిస్తున్న మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ నైరుతిరెడ్డి

గుంతకల్లు రూరల్: ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు ఆయన కూతురు మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ నైరుతీరెడ్డి బుధవారం దోసలుడుకి గ్రామానికి చెందిన గురుగిరికి రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. వైఎస్సార్‌సీపీ కార్యకర్త అయిన గురుగిరి గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధ పడుతున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి బాధితుడికి ఆర్థిక సహాయం అందించేలా చర్యలు తీసుకున్నారు.

వలంటీర్ నియామకం

యల్లనూరు: తిరుమలాపురం గ్రామానికి నూతన వలంటీరు శిరీషను నియమించినట్లు సర్పంచు రామాంజులరెడ్డి తెలిపారు. ఖాళీగా ఉన్న వాలంటీర్ స్థానంలో శిరీషను అధికారులు ఎంపికచేశారు. బుధవారం నుంచి ఆమె విధుల్లో కొనసాగుతారన్నారు. పంచాయతీ కార్యదర్శి ఉమాదేవి ఉన్నారు.

టీబీపై ప్రజలకు అవగాహన



టీబీ వ్యాధి గురించి వివరిస్తున్న ఆరోగ్య సిబ్బంది

గుత్తి రూరల్: కరిడికొండ గ్రామంలో టీబీ వ్యాధిపై బుధవారం అవగాహన కల్పించారు. గుత్తి టీబీ సూపర్‌వైజర్ దేవదాసు గ్రామంలో పర్యటించి టీబీ లక్షణాలను ప్రజలకు వివరించారు. సూపర్‌వైజర్ దేవదాసు మాట్లాడుతూ టీబీ వ్యాధి ఒకరి నుంచి ఒకరికి త్వరగా వ్యాపిస్తుందన్నారు. రెండు వారాలకు పైగా ఎవరికైనా దగ్గు ఉన్నట్లయితే వెంటనే గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి గల్ల పరీక్షలు చేయించుకోవాలన్నారు. గుత్తి టీబీ యూనిట్ సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన చిన్నపీర్ల పండుగ



బాదుల్లా పీరు వద్ద ప్రార్థనలు చేస్తున్న భక్తులు

యల్లనూరు: పాతపల్లి గ్రామంలో చిన్నపీర్ల పండుగ బుధవారం ముగిసింది. బాదుల్లా పీరుకు సర్పంచు సునీత, కుటుంబసభ్యులతో కలిసి చక్కర చదివింపులు చేయించారు. గ్రామంలో పీర్లను ఊరేగించారు. ఆఖరి రోజు కావడంతో గ్రామపెద్దలు ప్రభాకర్‌రెడ్డి, తిరుపాల్‌రెడ్డి, నవీన్‌కుమార్‌రెడ్డిలు భక్తులకు అన్నదాన వసతిని కల్పించారు. రాత్రికి బృందావన్ సాంస్కృతిక కార్యక్రమం ఉంటుందని గ్రామ పెద్దలు తెలిపారు.

సాకే భారతికి ఆర్థికసాయం



సాకే భారతికి చెక్కు అందిస్తున్న దృశ్యం

శింగనమల: మండలంలోని నాగులగుడ్డంకు చెందిన పీహెచ్‌డీ చేసిన సాకే భారతికి ఆత్మీయ ట్రస్ట్ సభ్యులు రూ.65 వేలు ఆర్థిక సాయం చేశారు. బుధవారం అనంతపురంలోని ఉపాధ్యాయభవన్‌లో ఆత్మీయ ట్రస్ట్ చైర్మన్, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు జయచంద్రారెడ్డి సాకే భారతిని అభినందించి చెక్‌ను అందజేశారు. ఆయన మాట్లాడుతూ సాకే భారతిని ఆదర్శంగా తీసుకొని బాలికలు చదవాలని కోరారు. ట్రస్ట్ సభ్యుడు రంజిత్‌కుమార్, యూటీఎఫ్ నేత ఎస్వీ రమణయ్య పాల్గొన్నారు.

రైల్వే ఉద్యోగుల క్రికెట్ టోర్నీ విజేత రన్నింగ్ స్టాఫ్ జట్టు



క్రికెట్ టోర్నీ విజేత రన్నింగ్ స్టాఫ్ జట్టు

గుత్తి: గుత్తి ఆర్‌ఎస్‌లోని రైల్వే ఇన్‌స్టిట్యూట్ క్రీడామైదానంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని వారం రోజులుగా రైల్వే ఉద్యోగుల క్రికెట్ టోర్నీ నిర్వహిస్తున్నారు. బుధవారం రన్నింగ్ స్టాఫ్ జట్టు, లోకో షెడ్ మధ్య ఫైనల్ మ్యాచ్ జరిగింది. ముందుగా బ్యాటింగ్ చేపట్టిన లోకో షెడ్ నిర్ణీత ఓవర్లలో 104 పరుగులు సాధించింది. 105 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన రన్నింగ్ స్టాఫ్ జట్టు కేవలం ఒక వికెట్ నష్టపోయి విజయం సాధించింది.

నేడు భూమిపూజ

బుక్కరాయసముద్రం: కొర్రపాడు గ్రామం వద్ద విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి గురువారం ఉదయం 10 గంటకు భూమిపూజ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ ప్రతాప్ కుమార్ ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి హాజరవుతున్నట్లు పేర్కొన్నారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

తాడిపత్రి అర్బన్: పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఎమ్మెల్యే పెద్దారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక భగత్‌సింగ్‌నగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రం-2లో వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను ఎమ్మెల్యే లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యం ఉండాలని సూచించారు. చాలా మంది బాలింతలు, గర్భిణులు, కిశోర బాలికలు రక్తహీనత బారిన పడుతున్నారన్నారు. వారిని సంపూర్ణ ఆరోగ్యవంతులుగా చేయాలన్న లక్ష్యంతో సీఎం వైఎస్‌జగన్ వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను అందిస్తున్నారన్నారు. మున్సిపల్ కమిషనర్ జి.రవి, సీఎస్‌డీటీ రాజ, సీడీపీఓ సాజిదాబేగం, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

శింగనమల: గర్భిణులు, బాలింతలు వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్‌ను సద్వినియోగం చేసుకోవాలని డీసీఎంఎస్ డైరెక్టర్ శ్రీరామిరెడ్డి సూచించారు. బుధవారం స్థానిక ఐసీడీఎస్ కార్యాలయంలో టేక్‌హోం రేషన్ గర్భిణులు, బాలింతలకు పంపిణీ చేశారు. సీడీపీఓ ఉమాశంకరమ్మ, తహసీల్దార్ ఈశ్వరమ్మ, ఎంపీడీఓ నిర్మలాకుమారి, సర్పంచ్ నాగమునెమ్మ, అంగన్‌వాడీ కార్యకర్తలు, వైఎస్సార్‌సీపీ రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు ఎన్వీ నారాయణ, మల్లికార్జునరెడ్డి , మురళీ తదితరులు పాల్గొన్నారు.

గార్లదిన్నె: మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం లబ్ధిదారులకు వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు పంపిణీ చేశారు.ఈసందర్భంగా మండల స్పెషల్ ఆఫీసర్ శాంతి మాట్లాడుతూ గర్భిణులు ,బాలింతలు, చిన్న పిల్లలకు బలవర్ధకమైన ఆహారాన్ని అందించడంపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారన్నారు. తహసీల్దార్ ఉషారాణి, ఎంపీడీఓ తేజోత్స్న, సీడీపీఓ ఉమాశంకరమ్మ, సూపర్‌వైజర్ వాణిశ్రీ తదితరులు పాల్గొన్నారు.

పుట్లూరు: మండలకేంద్రంలో బుధవారం తహసీల్దార్ మోహన్‌కుమార్ వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ మల్లేష్‌ప్రసాద్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శాంతకుమారి, వీఆర్‌ఓ వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.



బాలింతకు పౌష్టికాహార కిట్‌ను అందిస్తున్న ఎమ్మెల్యే పెద్దారెడ్డి



పామిడి : బాలింతలకు రేషన్ అందిస్తున్న ఏడీసీసీ బ్యాంకు చైర్‌పర్సన్ లిఖిత, మాజీ చైర్మన్ వీరాంజనేయులు

బుక్కరాయసముద్రం: వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకం మహిళలకు ఓ వరం లాంటిదని ఎంపీపీ సునీత పేర్కొన్నారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ సునీత మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి టీహెచ్‌ఆర్ఎఫ్ఎస్ యాప్ ద్వారా గర్భిణులు, బాలింతలకు ప్రతినెలా 3 కేజీల బియ్యం, కేజీ బ్యాడలు, అర కిలో నూనె, కేజీ అటుకులు, రెండు కేజీల రాగిపిండి, పావు కేజీ చొప్పున చక్కెర, ఎండు ఖర్జూరాలు, బెల్లం, 5 లీటర్ల పాలు, 25 కోడిగుడ్లు పంపిణీ చేస్తున్నారన్నారు. తహసీల్దార్ రమాదేవి, ఎంపీడీఓ విజయభాస్కర్, ఏపీఓ పోలేరయ్య, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు, నాగమణి, అన్నపూర్ణ దేవి, హేమలత, అంగన్‌వాడీ కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

పామిడి: వైఎస్సార్ సంపూర్ణ పోషణతో మహిళలకు మరింత ఆరోగ్యం చేకూరుతోందని ఏడీసీసీ బ్యాంకు చైర్‌పర్సన్ ఎం లిఖిత, మాజీ చైర్మన్ ఎం వీరాంజనేయులు అన్నారు. బుధవారం పామిడి సెక్టార్‌కు గాను స్థానిక అంబాభవానీ ఆలయం ఆవరణలో వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం వైఎస్సార్ సంపూర్ణ పోషణ కిట్ల ద్వారా బాలింతలు, గర్భిణుల్లో పోషకాహార లోపం నివారణకు కృషి చేస్తోందన్నారు. ఏసీడీపీఓ నాగమణి, డీటీ జీ లక్ష్మీనారాయణరెడ్డి, సూపర్‌వైజర్ రామలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘర్షణలో ఒకరికి గాయాలు

గార్లదిన్నె: మర్తాడులో బుధవారం ఘర్షణలో ఒకరికి గాయాలయ్యాయి. ఎస్ఐ సాగర్ తెలిపిన వివరాలు.. గ్రామానికి చెందిన శ్యామ్‌రాజు, జమున, ఆమె భర్త మధు ముగ్గురు భూమి వివాదంలో ఘర్షణకు దిగారు. ఈక్రమంలో జమున, మధు కుమారులతో కలసి శ్యామ్‌రాజుపై కట్టెలతో దాడి చేశారు. రక్తగాయాలైన శ్యామ్ రాజును అనంతపురం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు జమున, మధుపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువతికి తీవ్ర గాయాలు

గుత్తి: గుత్తి ఆర్ఎస్‌లో బుధవారం సాయంత్రం బైక్‌పై నుంచి పడి ఓ యువతి తీవ్రంగా గాయపడింది. వివరాలు.. గుత్తి ఆర్ఎస్‌కు చెందిన సుధా మిడుతూరు సబ్ సెంటర్‌లో పని చేస్తోంది. విధులు ముగించుకుని స్నేహితురాలితో పాటు బైక్‌లో ఆర్ఎస్‌కు బయలుదేరింది. ఆర్ఎస్‌లోని ఏవీఆర్ స్కూల్ వద్ద కుక్క అడ్డురావడంతో బైక్ అదుపుతప్పి కిందపడింది. ఘటనలో వెనుక కూర్చున్న సుధ తలకు బలమైన గాయాలయ్యాయి. స్థానికులు ఆమెను స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

పెద్దవడుగూరు : గేట్స్ కళాశాల వద్ద గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ఇద్దరికి గాయాలయ్యాయి. స్థానికుల వివరాల మేరకు అనంతపురానికి చెందిన మన్మథరావు కుమారుడు దేవేంద్రతో కలిసి గుంతకల్లుకు బైక్‌పై బయలుదేరారు. గేట్స్ కళాశాల వద్ద వాహనం ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వారిని గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



తాడిపత్రితో వృద్ధురాలికి సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



పీ కొత్తపల్లిలో సంక్షేమ లబ్ధిని తెలియజేస్తున్న ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి

తాడిపత్రి అర్బన్: అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు. బుదవారం స్థానిక 13వ వార్డులో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్లి నాలుగేళ్లలో ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని వివరించారు. స్థానికులు తన దృష్టికి తెచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. టీడీపీ హయాంలో కేవలం ఆ పార్టీ నాయకులకు, మద్దతుదారులకు మాత్రమే పథకాలు అందేవన్నారు. కానీ జగనన్న ప్రభుత్వంలో పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందిస్తున్నామన్నారు. అభివృద్ధి, సంక్షేమం ఇలాగే కొనసాగాలంటే జగనన్నను మరోసారి సీఎంగా చేసుకుందామని ప్రజలకు పిలుపునిచ్చారు. కౌన్సిలర్ రంగనాథ్‌రెడ్డి, నాయకులు హరినాథ్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ జి.రవి తదితరులు పాల్గొన్నారు.

పెద్దపప్పూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నవతర్నాల పథకాల ద్వారా 99 శాతం మంది ప్రజలకు సంక్షేమ పథకాలను అందించారని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు. బుధవారం పెద్దపప్పూరు సచివాలయం-1 పరిధిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టారు.ఈసందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను తెలుసుకోవడంతో పాటు నాలుగేళ్లలో ప్రభుత్వం అందించిన లబ్ధిని వివరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలంటే వచ్చే ఎన్నికల్లో జగనన్నను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. గత ప్రభుత్వంలో పెద్దపప్పూరులోని వీధులన్నీ అధ్వానంగా ఉండేవని, ఈ ప్రభుత్వంలో రూ.2 కోట్లతో సీసీరోడ్లు ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని గ్రామస్తులు హర్షం వ్యక్తం వ్యక్తం చేశారు. కోఆప్షన్ సభ్యుడు హాజీవలి, సర్పంచు ఓబులమ్మ,సీనియర్ నాయకులు ముచ్చుకోట అమర్‌నాథ్‌రెడ్డి, నామానంకపల్లి రఘునాథరెడ్డి, వరదాయపల్లి శివారెడ్డి, ముచ్చుకోట చిక్కేపల్లి శ్రీనివాసరెడ్డి, రామేశ్వర్ రెడ్డి, జూటూరు ఎంపీటీసీ అనీల్‌కుమార్‌రెడ్డి, స్థానిక నేతలు సంజీవ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, షేక్‌పల్లి నాగిరెడ్డి పాల్గొన్నారు.

జగనన్నతోనే రామరాజ్యం

పామిడి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన రామరాజ్యాన్ని తలపిస్తోందని ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి అన్నారు. బుధవారం పీ కొత్తపల్లి, నెమళ్లపల్లిలో ఎమ్మెల్యే గుంతకల్లు మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ నైరుతిరెడ్డితో కలిసి గడప గడపకూ మన ప్రభుత్వంకార్యక్రమం నిర్వహించారు. పీ కొత్తపల్లిలో వైఎస్సార్‌సీపీ జెండా రంగులతో అలంకరించిన ఎద్దులబండిలో వారిని ఊరేగించారు. ఆయా గ్రామాల్లో ప్రభుత్వం ద్వారా చేకూరిన లబ్ధిని వారు ప్రజలకు వివరించారు. ఈసందర్భంగా సీసీరోడ్లు, డ్రైనేజీ కాలువలు, పింఛన్లు, హౌసింగ్, కరెంటు అధిక బిల్లులుట నష్ట పరిహారం అందకపోవడంపై స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థతో గ్రామస్వరాజ్యం సాకారం చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముందుకెళ్తున్న వైఎస్ జగన్‌ను మరోసారి సీఎంగా ఆశీర్వదించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌ఛార్జ్ సీబీ జానకిరామిరెడ్డి, ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి, కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎల్ మధుసూదన్‌రెడ్డి, గుత్తి మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్లు పెమ్మక చెన్నకేశవరెడ్డి, గౌరప్ప, జోజోడే కుమార్, అనిల్‌కుమార్‌రెడ్డి, శేషారెడ్డి, సూర్యనారాయణరెడ్డి, నరసింహ, గోపాల్ నాయక్, నెల్లి హనుమంతరెడ్డి పాల్గొన్నారు.

అమ్మపాలు అమృతంతో సమానం



యల్లనూరు: మాట్లాడుతున్న డాక్టర సాయినాగశ్రీ

యల్లనూరు: అమ్మ పాలు అమృతంతో సమానమని తిమ్మంపల్లి వైద్యురాలు నాగసాయిశ్రీ తెలిపారు. బుధవారం కల్లూరులో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మహిళలకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వైద్యురాలు మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలోపు తల్లిపాలు తాగించాలన్నారు. అలాగే తల్లిపాలు బిడ్డకు ఇచ్చే మొదటి టీకా అన్నారు. సీహెచ్ఓ సుప్రియ, ఎంపీహెచ్ఈఓ వీరనారాయణ, ఏఎన్ఎం పద్మావతి, అంగన్వాడీ వర్కర్ లక్ష్మీదేవి, తల్లులు, బాలింతలు పాల్గొన్నారు.

గుంతకల్లుటౌన్: తల్లి పాలలో పిల్లలకు అన్ని రకాల పోషకాలు అందుతాయని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పుష్పావతి తెలిపారు. బుధవారం దండుమిట్ట అంగన్‌వాడీ కేంద్రం వద్ద తల్లిపాల వారోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భవిష్యత్తులో పిల్లల ఆరోగ్యానికి పునాది తల్లిపాలేనని చెప్పారు. ఏఎన్ఎం సౌజన్య, వార్డు మహిళా సంరక్షణా కార్యదర్శి తేజస్విని ఉన్నారు.

గార్లదిన్నె: తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమని పీహెచ్‌సీ డాక్టర్ గౌతమి పేర్కొన్నారు. బుధవారం కేశవాపురంలో తల్లిపాలు వారోత్సవాలు నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ గౌతమి తల్లి పాల విశిష్టతను తెలియజేశారు. హెల్త్ అసిస్టెంట్ శివయ్య, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

జగనన్నే మళ్లీ ముఖ్యమంత్రి

గుత్తి/ పెద్దవడుగూరు/ పామిడి : రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే జగనన్నే మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ప్రకాశం జిల్లా మార్కాపురానికి చెందిన వైఎస్సార్‌సీపీ నేత జిలాన్‌బాషా ఆకాంక్షించారు. మరోసారి జగన్ సీఎం కావాలంటూ మార్కాపురం నుంచి ఇచ్ఛాపురం(4,200 కి.మీ) ప్రజా సంక్షేమ పాదయాత్ర చేపట్టినట్లు తెలిపారు. బుధవారం పాదయాత్ర పెద్దవడుగూరు, గుత్తి, పామిడిలో సాగింది . ఈసందర్భంగా వైఎస్సార్‌సీపీ శ్రేణులు అతడికి ఘన స్వాగతం పలికాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వన్నూర్‌బీ, వైస్ చైర్ పర్సన్ బిందె వరలక్ష్మి, పట్టణ కన్వీనర్ పీరా, సచివాలయ కన్వీనర్ రంగస్వామి, కౌన్సిలర్లు మర్తాడు హసీనా, వరదరాజులు, కేవీ రమణ, నరేష్, నజీర్, ఫరూక్, వాల్మీకి శివ, సీనియర్ నాయకులు వెల్డింగ్ రవూఫ్, హమాలి రామాంజి, చెన్నాజీ, షఫి, కటిక ఖురేషి అన్వర్, సికిందర్, నాగరాజు, ప్రసాద్‌రెడ్డి, సచివాలయ కన్వీనర్ శివ, జ్ఞానేశ్వర్, రంగస్వామి, పామిడి సచివాలయాల పట్టణ కన్వీనర్ ఆసిఫ్, నాయకులు కే మహబూబ్‌బాషా,అబూసాలేహా తదితరులు పాల్గొన్నారు.



గుత్తిలో జిలాన్ బాషాకు స్వాగతం పలుకుతున్న వైఎస్సార్ సీపీ శ్రేణులు

ఘనంగా పింగళి వెంకయ్య జయంతి

గుత్తి రూరల్: బేతాపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం భారతదేశ జాతీయ పతాక రూపకర్త దివంగత పింగళి వెంకయ్య 146వ జయంతిని ఘనంగా నిర్వహించారు. పాఠశాల హెచ్ఎం మహాలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా పింగళి వెంకయ్య చిత్రపటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ జాతీయ పతాక రూపకర్త మన తెలుగు వాడు కావడం తెలుగు జాతి గర్వించదగ్గ విషయమన్నారు. ముంబైకి చెందిన దర్భా వెంకటేశ్వరప్రసాద్ తన తండ్రి దర్భా సుబ్రమణ్యం జ్ఞాపకార్థంగా 40 మంది విద్యార్థులకు విద్యాసామగ్రి అందజేశారు. ఉపాధ్యాయులు ఓబుళపతి, రామకృష్ణయ్య, సుజాత, సులోచన, శివ ప్రసాద్, రవీంద్రనాథ్‌రెడ్డి, నరేంద్రగౌడ్, సాధన, రత్నకుమారి, ప్రకాష్ పాల్గొన్నారు.



విద్యార్థులకు సామగ్రి అందిస్తున్న ఉపాధ్యాయుడు

సంక్షేమ పాలన జగనన్నతోనే సాధ్యం



మహిళతో సమస్యలు తెలుసుకుంటున్న కేతిరెడ్డి సాయి ప్రతాప్‌రెడ్డి

తాడిపత్రి: రాష్ట్రంలో సంక్షేమపాలన సీఎం జగనన్నతోనే సాధ్యమని వైఎస్సార్‌సీపీ యువ నేత కేతిరెడ్డి సాయిప్రతాప్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన రూరల్ పరిధిలోని రమేష్‌రెడ్డి కాలనీలో పర్యటించారు. కాలనీలో ప్రజల సమస్యలను ప్రతి గడపకు తిరుగుతూ అడిగి తెలుసుకున్నారు. వారు తెలిపిన సమస్యలపై ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి దృష్టికి తీసుకువెళ్లి, సంభంధిత అధికారులకు సమస్యను పరిష్కారమయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు. అలాగే ప్రభుత్వం ప్రజల కోసం చేపడుతున్న నవరత్న పథకాలను వివరించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించి, వారి ఆర్థిక జీవన విధానాలను మెరుగుపరచడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి పని చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రమణమ్మ, ఎంపీటీసీ రవికుమార్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పల్లె నాగేశ్వర్‌రెడ్డి, నాయకులు ప్రదీప్ రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చిన్నారుల చికిత్సకు ఆర్థికసాయం

తాడిపత్రి: యాడికి మండలం, తిప్పారెడ్డిపల్లికి చెందిన బషిరున్, షెక్షావలి దంపతుల కుమారుడు మహమ్మద్ సలీం కిడ్నీ, కుమార్తె సమీర థైరాయిడ్, ఫిట్స్‌తో భాధపడుతున్నారు. వారి ఆర్థిక పరిస్థితి గురించి అదే గ్రామానికి సంజీవరెడ్డి ద్వారా విషయాన్ని తెలుసుకున్న ఏఆర్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు కలిగర్ మహమ్మద్ అయూబ్ బుధవారం పట్టణంలోని సొసైటీ కార్యాలయంలో బషిరున్‌కు రూ.10 వేలు అందించారు. సొసైటీ సభ్యులు అయూబ్‌బాష, మాబాషా పాల్గొన్నారు.

ఫైర్‌స్టేషన్‌కు స్థల పరిశీలన

గుత్తి: పట్టణంలో ఫైర్ స్టేషన్ ఏర్పాటుకు రెవెన్యూ అధికారులు బుధవారం అనంతపురం రోడ్డు, తాడిపత్రి రోడ్డులో స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్‌పీఎస్ జిల్లా కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఆర్‌పీఎస్ పోరాటాల వల్ల త్వరలోనే ఫైర్ స్టేషన్ ఏర్పాటు కానుందని సంతోషం వ్యక్తం చేశారు.

డిపాజిట్లు చెల్లించాలి

తాడిపత్రి అర్బన్: అగ్రిగోల్డ్ బాధితులకు డిపాజిట్లను వెనక్కు చెల్లించాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి రంగయ్య డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక నెహ్రూ పార్కులో అగ్రిగోల్డ్ బాధితులకు సత్వరమే డిపాజిట్లు చెల్లించాలన్న కరపత్రాలను విడుదల చేశారు. పట్టణ కార్యదర్శి చిరంజీవియాదవ్, సహాయ కార్యదర్శి శ్రీరాములు ఉన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి



సమస్యలు తెలుసుకుంటున్న కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి

తాడిపత్రి అర్బన్ : వార్డుల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయుడు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. బుదవారం నందలపాడులో పర్యటించిన ఆయన వార్డులో నెలకొన్న సమస్యలను స్థానికులతో అడిగి తెలుసుకున్నారు. కౌన్సిలర్ రూప, నాయకులు బాలరాజు, అలీ పాల్గొన్నారు.

యాడికి: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని యువనేత కేతిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. బుధవారం కేశవ రాయునిపేటలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందించిన లబ్ధిని తెలియజేయడంతోపాటు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సర్పంచు పద్మనాభరెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు వెంకటరామిరెడ్డి, సీనియర్ నేతలు బాలా రమేష్ బాబు, భోగాతి బ్రహ్మనందరెడ్డి, మాజీ ఎంపీటీసీ సభ్యుడు రామచంద్రారెడ్డి, నేతలు కొట్టే వెంకటరామిరెడ్డి, కొట్టే జయరామిరెడ్డి, వాసుదేవరెడ్డి, రామ్మోహన్, జయరామిరెడ్డి పాల్గొన్నారు.

తెగుళ్లపై జాగ్రత్త తప్పనిసరి

నార్పల: రైతన్నలు పంటలకు వచ్చే తెగుళ్లపై ముందు జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలని ఏడీఏ చంగల్‌రాయుడు సూచించారు. బుధవారం ఆయన గూగూడు గ్రామ శివారులో సాగు చేసిన పలు పంటలను పరిశీలించారు. అక్కడే ఉన్న రైతన్నలతో పొలంబడి కార్యక్రమం నిర్వహించి రైతులకు పంటల సాగుపై అవగాహన కల్పించారు. పంటల్లో చీడపురుగులు, తెగుళ్ల వ్యాప్తి చెందకుండా నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. ఏఓ చిన్న వీరస్వామి, రైతులు పాల్గొన్నారు.

దాడులు అరికట్టాలి

గుంతకల్లుటౌన్: హర్యానా మేవాత్‌లోని శంకరుని ఆలయ సందర్శనకు వెళ్లిన భక్తాదులపై దాడులకు తెగబడిన దుండగులను శిక్షించాలని భజరంగ్‌దళ్ రాష్ట్ర నేత సి.రవి, జిల్లా నాయకుడు గద్వాల్ ప్రతాప్ డిమాండ్ చేశారు. బుధవారం వీహెచ్‌పీ, బజరంగ్‌దళ్ నాయకులు పొట్టిశ్రీరాములు సర్కిల్ వద్ద దాడిపై నిరసన తెలిపారు. వీహెచ్‌పీ సేవాప్రముఖ్ బండిమురళీ, నాయకులు సంజీవరెడ్డి, చరణ్, బీజేపీ జిల్లా కార్యదర్శి కొలిమి రామాంజి, అసెంబ్లీ కన్వీనర్ విశ్వనాథ్ పాల్గొన్నారు.

ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు అన్యాయం

పుట్లూరు: యువతి పట్ల అసభ్యంగా ప్రవర్తించడమే కాకుండా ఇలా చేయడం తప్పు అని చెప్పిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయడం అన్యాయమని రెడ్డి సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం శనగలగూడూరులో ఏపీ రెడ్డి సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు గంగులకుంట నరేష్‌కుమార్‌రెడ్డి పర్యటించారు. మహిళలకు రక్షణగా ఉండాల్సిన పోలీసులు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని దుర్వినియోగం చేస్తూ బాధిత యువతికి అండగా నిలిచి జులాయిని ప్రశ్నించిన రెడ్డి యువకులపై కేసులు నమోదు చేయడం అన్యాయమన్నారు. ఇలా అయితే ఇళ్లలోకి వచ్చి అత్యాచారాలు చేసినా తాము వారిని ఏమి అనకుండా పోలీసుల వద్దకు పరిగెత్తాలా అని ప్రశ్నించారు. మహిళల పట్ల అనుచింతంగా ప్రవర్తించే వారిపై కఠిన చర్యలు తీసుకోకుండా కులం పేరుతో ఏకపక్షంగా వ్యవహరించడం సమంజసం కాదన్నారు. పోలీసుల వైఖరిని ఖండిస్తూ దాదాపు 20 వాహనాలలో శనగలగూడూరు గ్రామంతో పాటు పలు గ్రామాలకు చెందిన ప్రజలతో కలిసి ఏ.కొండాపురం వద్ద తాడిపత్రి-అనంతపురం రోడ్డుపైకి రాస్తారోకో చేపట్టారు. విషయం తెలుసుకున్న డీఎస్పీలు వెంకటశివారెడ్డి, గంగయ్య అక్కడికి చేరుకుని రెడ్డి సంఘం నాయకులు, గ్రామస్తులతో చర్చించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ యువతి పట్ల అనుచితంగా ప్రవర్తించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు అన్యాయంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసును తొలగించాలని డిమాండ్ చేశారు. మరో ఐదు రోజుల్లో తమకు న్యాయం చేయకపోతే కలెక్టరేట్ ఎదుట పెద్ద ఎత్తున నిరసన చేపడతామన్నారు. నాయకులు బయపరెడ్డి, కేశవరెడ్డి, శేషాద్రి, రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షుడు పిచ్చిరెడ్డి, భీమేశ్వరెడ్డి, శ్రీనివాసులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రాస్తారోకో చేస్తున్న దృశ్యం

బడి ఈడు పిల్లలు బడిలో ఉండాలి

పుట్లూరు: బడి ఈడు పిల్లలు తప్పనిసరిగా బడిలో ఉండేలా చూడాలని మండల నోడల్ ఆఫీసర్ ఓబులమ్మ పేర్కొన్నారు. బుధవారం ఆమె కడవకల్లు పాఠశాలను తనిఖీ చేశారు. పాఠశాలలో డ్రాపౌట్స్‌పై ఆరా తీశారు. పాఠశాలలతో పాటు క్షేత్ర స్థాయి నుంచి సమాచారం తీసుకుని బడి ఈడు పిల్లలు బడిలో ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ మోహన్‌కుమార్, ఎంపీడీఓ యోగానందరెడ్డి, ఎంఈఓ శ్రీదేవి, ఈఓఆర్డీ ఆనంద్‌ప్రసాద్ పాల్గొన్నారు.

డ్రైనేజీ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయండి

గుంతకల్లుటౌన్: పట్టణంలోని రాజేంద్రనగర్ వేంకటేశ్వరస్వామి ఆలయ ముఖద్వారం వద్ద కొత్త డ్రైనేజీ నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. బుధవారం 14వ వార్డు కౌన్సిలర్ సాయిపోగు రంగమ్మ అభ్యర్థన మేరకు వార్డులో పారిశుధ్య పనులను కమిషనర్ పరిశీలించారు. గుడి ఆర్చ్ వద్ద వర్షం వచ్చినప్పుడల్లా డ్రైనేజీ నిండి రోడ్లపై మురుగునీరు పారుతుండటంతో ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారని కౌన్సిలర్ తెలిపారు. డీఈ హేమచంద్ర, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ మురళీ, వార్డు ఇన్‌చార్జ్ వీరేష్, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.